

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,15 జనవరి 2026

8 పేజీలు


# భీమవరం కోడి పందాల బరుల్లో కోట్ల దందా

- సంక్రాంతి ముసుగులో 'జూద' జాతర.. !
- తెల్ల చొక్కాలకు,కాకి చొక్కాలకు రేట్లు ఫిక్స్ అంటూ విమర్శలు ?



**భీమవరం,మేజర్‌న్యూస్:** సంక్రాంతి అంటే సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేయాలి. కానీ భీమవరం నియోజకవర్గంలో మాత్రం సంక్రాంతి పేరుతో 'జూద క్రాంతి' నడుస్తోంది.పందెంరాయుళ్లను ఆకర్షించేందుకు సంప్రదాయం ముసుగులో భారీ ఎత్తున పేకాట, గుండాట శిబిరాలను ఏర్పాటు చేసి కోట్ల రూపాయలు చేతులు మార్చుకుంటున్న వైనం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.దందాకు 'రేటు' ఫిక్స్ నియోజకవర్గంలోబరులు ఏర్పాటు చేసుకోవాలంటే అనధికారిక అనుమతులు తప్పనిసరి.విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం..ఈ దందా సజావుగా సాగడానికి భారీగానే ముట్టజెప్పినట్లు తెలుస్తోంది.తెల్లచొక్కాలకు (రాజకీయ నాయకులు/ ముఖ్యులు): ఒక్కో బరికి వాటాలు పంచుకుని, చట్టాన్ని పక్కనపెట్టి యథేచ్ఛగా బరులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గొల్లవాని తిప్ప రోడ్‌లో 'స్పెషల్‌గా ఏర్పాట్లు జరిగాయి. ముఖ్యంగా గొల్లవాని తిప్ప రోడ్‌లో ఏర్పాటు చేసిన బరిలో పందెం రాయుళ్ల కోసం 'సకలసదుపాయాలు' కల్పించడం గమనార్హం. జూదరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వారికి కావాల్సిన సౌకర్యాలన్నీ సమకూర్చి, వారిని జూదం వైపు ఆకర్షిస్తున్నారు. నియోజకవర్గం అంతటా ఇదే తంతు.. కేవలం భీమవరం పట్టణమే కాకుండా గ్రామీణ ప్రాంతాలైన వీరవరం, నవుడూరు, తాడేరు ప్రాంతాల్లోనూ భారీ ఎత్తున బరులు సిద్ధమయ్యాయి. పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా దాదపుగా అన్ని ప్రాంతాలలో కోడి పందాలు

- తరువాయి 2లో..

# కత్తులు దువ్వుకున్న కోళ్లు

- కోర్టు ఉత్తర్వులు,కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు : పట్టించుకోని అధికారులు





**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** సంప్రదాయం పేరుతో కోడి పందాలు గుండాట పేకాటలకు తెర లేపారు. బుధవారం ఉదయం నుండి కోడిపందాలను ప్రారంభించారు. మండలంలోనికంసాలికుంట, దుద్దుకూరు, దొరమామిడి,అంతర్వేదిగూడెం,కొమ్ముగూడెం గ్రామాలలో కోడిపందాలు నిర్వహించారు. కోడిపందాలలో లక్షల రూపాయలు చేతులు మారాయి. కంసాలికుంట గ్రామంలో గుండాటనిర్వాహకులుమోసం చేస్తున్నారని పందెపు రాయుళ్లువారిపై దాడికి దిగారు. గొడవ పెద్దది అవుతుండడంతో సద్దుమణిగింప చేశారు. సంబంధిత శాఖ అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయి కన్నేత్తైన చూడలేదని గ్రామాల ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు.సంబంధిత శాఖ అధికారులు కోర్టు ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖతరు చేశారనిప్రజలుబహిరంగంగా విమర్శిస్తున్నారు. భారీ స్థాయిలో పందాలు జరుగుతున్న పోలీసు రెవెన్యూ శాఖ అధికారులకు పందాలు నిర్వహించడం కనిపించడం లేదా అనే విమర్శలు ప్రశ్నలు ప్రజల నుండి వ్యక్తం అవుతున్నాయి. ఈమాత్రం దానికి అధికారులు ఎందుకు అంత హడావిడి చేస్తారంటూ ప్రజలు వాపుతున్నారుసంబంధిత శాఖ అధికారులపై హైకోర్టు గానిజిల్లా కలెక్టర్‌గానిచర్యలు తీసుకుంటారా లేక పందాలు పూర్తయ్యాక ఐస్ క్రీమ్,బిర్యానీ అమ్ముకున్న వారిపై తూతు మంత్రంగా కేసులు పెట్టి వదిలేస్తారా ? లేక ఎవరు దొరకలేదని వదిలేస్తారా ? అనేది వేచి చూడాలని ప్రజలు చెప్పుకుంటున్నారు.

# ఘనంగా పోలీసుల సంక్రాంతి సంబరాలు

కుటుంబాలతో కలిసి పాల్గొన్న జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ దంపతులు

మిగతా 2 లో..














# ఘనంగా పోలీసుల సంక్రాంతి సంబరాలు

**– కుటుంబాలతో కలిసి పాల్గొన్న జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ దంపతులు**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద ఉన్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో పోలీస్ కుటుంబ సభ్యులు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్,వారి సతీమణి ధాత్రి రెడ్డితో కలిసి ప్రారంభించారు. జిల్లా ఎస్ పి జిల్లా ప్రజలకు బోగి,సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో పండుగ జరుపు కోవాలి అని, ప్రజలు అసాంఘిక కార్య కలాపాలకు దూరంగా ఉండాలి అని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కుటుంబాల సభ్యులు రంగు రంగుల హరి విల్లు ముగ్గులు పోటీ లను పెరేడ్ గ్రౌండ్ అంతటా అలంకరించగా, అందమైన ముగ్గులు వేసిన మహిళలకు జిల్లా ఎస్పీ దంపతులు బహుమతులు అంద చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అనాదిగా వస్తున్న మన పండుగల సాంస్కృతిక విశిష్టతను వివరిస్తూ,భోగి, సంక్రాంతి, కనుమ పండుగల ప్రాముఖ్యతను వివరించారు.పాడిపంటలు సమృద్ధిగా పండేందుకు మానవులతో పాటు పశువుల పాత్ర ఎంతో కీలకమని, అందుకే పశువు లకు అంకితమైన పండుగలు మన సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురాతన కాలం నుంచి మానవ జీవితానికి సహక రిస్తున్న ఎద్దుల బండి ప్రదర్శన హరిదాసుల వేషధారణ, బాలిక కర్ర సాము తదితర, సాంప్రదాయ, కార్యక్రమాలునిర్వహించి,సంక్రాంతి సంబరా లకు మరింత శోభను తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డి గూడెం ఏఎస్పీ సుస్మిత ఆర్. ట్రైనీ ఐపీఎస్ జయ శర్మ ,జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్. సూర్య చంద్ర రావు ఏఆర్ అదనపు ఎస్పీ ముని రాజా , డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ , ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ యు. రవి చంద్ర ,ఏ ఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్ , మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బా రావు , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు , ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ సత్య నారాయణ,ఏలూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ ,ఆర్ఐ పవన్ కుమార్ ,సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు ,డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ హబీబ్ భాషా ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భోగి పండుగ సందర్భంగా ప్రజలందరికీ భోగ భాగ్యాలు కలగాలని,భోగి పళ్ళు ఉత్సవాన్ని అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ఈ ముగ్గులు పోటీల్లో పాల్గొన్న మహిళలకు మొదటి బహుమతిగా రూ.15వేలు రెండో బహుమతిగా 10 వేలు, మూడో బహుమతిగా 5వేలు ఎస్ పి అందజేశారు.

# మావుళ్లమ్మ దేవస్థానంలో మంత్రి 'కొండపల్లి 'దంపతుల పూజలు





**భీమవరం,మేజర్ న్యూస్ :** మావుళ్లమ్మ అమ్మవారిని మైక్రో,స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (మీవీజు),గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దంపతులు సాయంత్రం6 గంటలకు జరిగే పంచ హారతులు సమయంలో దర్శించుకున్నారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు ఆశీర్వచనాలు నిర్వహించారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ బుద్ద మహాలక్ష్మి నగేష్, ఆలయ చైర్మన్ బొండాడ నాగభూషణం శేషవస్త్రం, ప్రసాదం, జ్ఞాపిక అందచేసారు.

# సంక్రాంతి అనగానే కొత్తపల్లి సోదరులు గుర్తుకు వస్తారు





**– ఆర్డీవో దాసిరాజు,డి.ఎస్.పి శ్రీ వేద**

**నరసాపురం,మేజర్ న్యూస్ :** తీర ప్రాంతంలో సంక్రాంతి పండుగ అనగానే జాతీయస్థాయిలో కొత్తపల్లి సోదరులు నిర్వహించే కబడ్డీ పోటీలు అందరికీ గుర్తుకు వస్తారని ఆర్డీవో దాసిరాజు, డి.ఎస్.పి శ్రీ వేద అన్నారు. బుధవారం గోగులమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 40 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న జాతీయస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిదు లు గా హాజరయ్యారు. డీఎస్పీ శ్రీ వేద జ్యోతి ప్రజ్వలన చేయగా, ఆర్డీవో దాసిరాజు మాజీ మంత్రి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడుతో కలిసి పోటీలను ప్రారంభించారు. చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా యువతను మంచి మార్గంలో నడిపించాలన్నదే వీరి ఆశయమని అన్నారు. ఎన్ని ఇబ్బందులుఎదురైనప్పటికీ ప్రతి ఏట క్రమం తప్పకుండా పోటీలు నిర్వహించటం అందరికీ సాధ్యం కాదన్నారు.కోడిపందాలు,జూదం,గుండాట తదితర చెడు వ్యసనాల వైపు ప్రజలు ఆకర్షితులు కాకూడదన్నారు. కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ దేశంలోని పంజాబ్, ఉత్తరప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, కేరళ, తెలంగాణ తదితరరాష్ట్రాల ఆటగాళ్లతో పాటు అంతర్జాతీయ స్థాయిలో పథకాలు గెలుపొందిన వారు కూడా ఈపోటీలలో పాల్గొంటున్నారన్నారు. గోగులమ్మ ఉత్సవ కమిటీ కన్వీనర్ మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ యాదగిరి, నక్కంటి సుబ్బారావు, ఆరేటి మృత్యుంజయ, పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# భీమవరం కోడి పందాల బరుల్లో కోట్ల దందా

మొదటిపేజి తరువాయి

జరుగుతున్నట్టు సమాచారం. కోడిపందాలతో పాటు చట్టవిరుద్ధమైన గుండాట,పేకాట శిబిరాలు ఏర్పాటు చేసి సామాన్యుల జేబులకు చిల్లులుపెడుతున్నారు ప్రశ్నార్థకంగాచట్టం మారింది.

సంక్రాంతి పేరుతో జరుగుతున్న ఈ అక్రమ దందాను అరికట్టాల్సిన బాధ్యత ఎవరిది? మామూళ్ల మత్తులో అధికారులు జోగుతున్నారా? లేక చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా? అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# జర్నలిస్టు ప్రశాంతరాజు అకాల మృతి విచారకరం

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :**అభ్యుదయ భావాలు కలిగిన కలం శ్రామికుడు, విశాలాంధ్ర దినపత్రిక బాపట్ల జిల్లా బ్యూరో కాగిత ప్రశాంతరాజు అకాల మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రశాంతరాజు విశాలాంధ్ర పత్రికలో కర్లపాలెం మండల విలేఖరిగా తన ప్రస్థానం మొదలు పెట్టి. అంచెలంచెలుగా ఎదుగుతూ, నేడు బాపట్ల జిల్లాకు బ్యూరోగా సేవలను అందిస్తున్నారని స్మరించుకున్నారు.సీపీఐతో ఆయనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు.

ప్రజా సమస్యలపై తన కథనాల ద్వారా ప్రభుత్వ యంత్రాంగం,ప్రజాప్రతినిధులలో కదలికలు తెచ్చారన్నారు. సీపీఐ తలపెట్టిన పోరాటాలు, ఉద్యమాలను విశాలాంధ్ర ద్వారా ప్రజలలోకి తీసుకెళ్లి,వారిలో చైతన్యం నింపేందుకు తనవంతు కృషి చేశారని గుర్తు చేశారు.ప్రశాంతరాజు అకాల మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నానని ఆవేదన వెలిబుచ్చారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సంతాపం వ్యక్తం చేశారు.

# ప్రజా వ్యతిరేక జీవోలను భోగి మంటల్లో దగ్ధం చేసిన సిపిఐ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ పి పి పిల పేరుతో విడుదల చేసిన జీవో నెంబర్ 590 847లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, అదేవిధంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేసి వికసిత్ భారత్ జి రామ్ జి అనే పేరు పెట్టటానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోని రద్దు చేయాలని బుధవారం మండల సమితి ఆధ్వర్యంలో జీవో కాఫీలను భోగిమంటల్లో సిపిఐ శ్రేణులు దగ్ధం చేశారు

ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోడుదొంగల్లా వ్యవహరిస్తూ దేశంలో గల పలు ఉత్పత్తి సాధనాలను అంబానీ ఆదాని లాంటి కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టడంతో పాటు ప్రజలందరికీ మౌలికమైన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్న జీవోలను వెంటనే రద్దు చేసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ద్వారకాతిరుమల మండల సమితి కార్యదర్శి గొలిమే బాలయేసు, మండల కార్యవర్గ సభ్యులు తాళ్లూరి నాగరాజు, కలపాల శ్రీరాములు, గడ్డం శివాజీ, వెంకట్రావు,గుదే ఆశీర్వాదం చిలంతరాజుల శ్రీనివాసు,జగన్నాధ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ బంగ్లాలో అంగరంగ
# వైభవంగా భోగి మంటలు,రంగవల్లులు



**భీమవరం,మేజర్‌న్యూస్ :** సంక్రాంతిని పురస్కరించుకొని తొలి రోజు భోగి సందర్భంగా బుధవారం కలెక్టర్ బంగాళాలో భోగిమంటలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిశాస్త్రోక్తంగా పూజాకార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ వేడుకలలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. బంగళా మొత్తం రకరకాల విద్యుత్ బల్బులతో అలంకరించి, రంగవల్లులను శోభాయమానంగా తీర్చిదిద్దారు. భోగి మంటలు కనువిందు చేశాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అన్ని ప్రాంతాల వారు జరుపుకొనే పెద్ద పండుగ సంక్రాంతి అని, ప్రతి ఒక్కరు బంధుమిత్రులతో కలిసి సందోత్సవాల మధ్యసంక్రాంతిని జరుపుకుంటాం న్నారు.పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ ప్రతి ఇంటి ముందు భోగి మంటలు, రంగవల్లుల శోభతో దివ్యత్వం, కళా నైపుణ్యం గోచరిస్తాయన్నారు. స్నానం, దానం,పితృతర్పణం,దేవతలను పూజించడం వంటివి సంక్రాంతి పండుగలో భాగం అన్నారు. సంక్రాంతి పండుగతో జిల్లాలోని ప్రతి ఇంటిలో సిరులు వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ అన్నారు. భోగి మంటలు వేడుకలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీమ్ అస్మి,జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్, జిల్లాఎస్పీ,జాయింట్ కలెక్టర్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రెవ గెడ్డం శామ్యూల్ జాన్సన్‌కు బిషప్ పట్టాభిషేకం



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** ప్రముఖ క్రైస్తవ ఆధ్యాత్మికవేత్త, మార్టేరు పంచగ్రామ యూసిఏ వ్యవస్థాపకులు రెవరెండ్ గెడ్డం శామ్యూల్ జాన్సన్‌కు బిషప్ పట్టాభిషేకం బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అంతర్వేదిపాలెంలో ఇండియన్ పెంతుకోస్టల్ చర్చ్ ఆధ్వర్యంలో జరుగుతున్న విమోచన మహోత్సవాలలో ఆర్చి బిషప్ పచ్చిగోళ్ళ శామ్యూల్ పిన్ని లాజరస్‌లా చేతులమీదుగా బిషప్ పట్టాభిషేకం నిర్వహించారు. బిషప్ శామ్యూల్ జాన్సన్, మెర్సీ దంపతులు గత ఐదు దశాబ్దాలుగా ఆచంట నియోజకవర్గం కేంద్రంగా పండితవిల్లూరు గ్రామంలో 70 సంవత్సరాల పైబడి ఇండియన్ పెంతుకోస్టల్ చర్చి స్థాపించి,నిర్వహిస్తూ దేశ, విదేశాలలో క్రైస్తవ ఆధ్యాత్మిక బోధనలతో విస్తృతంగా బోధలు చేస్తూ, నూతన జీవము బైబిల్ కరస్పాండెంట్ కోర్సు నిర్వహించారు. దశాబ్దాల నుండి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత విద్యా వసతి కల్పిస్తూ, వృద్ధులు, వితంతువులు నిరాశ్రయులైన వారికి స్వచ్ఛంద సామాజిక సేవలు నిర్వహిస్తూ పలువురు ప్రభుత్వ అధికారుల, ప్రజాప్రతినిధుల మన్ననలు పొందారు,శామ్యూల్ జాన్సన్ కు బిషప్ పట్టాభిషేకం పట్ల క్రైస్తవ మైనార్టీ నాయకులు గుత్తుల సాల్మన్ దొర హర్షంచేశారు,పంచ గ్రామ యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు చవ్వాకుల భరత్ కుమార్,డాక్టర్ తానేటి యేసురత్నం,పాస్టర్లు శామ్యూల్, చిరంజీవి,ప్రభాకర్ రెడ్డి,ఆర్ఎస్‌రావు,అడ్డాల థమస్,యాళ్ల డేవిడ్,రాజ్ కుమార్, రవికుమార్ రాంబాబు,యేసుపాదం,పలువురు ప్రజాప్రతినిధులు, విశ్వాసులు అభినందనలు తెలిపారు.

# బీబీజీ సంక్రాంతి సంబరాలు - లక్కీడ్రాలో ఉచిత ప్లాట్ పంపిణీ





### – కొత్త కొనుగోలుదారులకు భారీ ఆఫర్లు

**భీమవరం,మేజర్ న్యూస్ :** ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ (బీబీజీ) సంక్రాంతి పండుగ వేళ తమ వినియోగదారులకు అదిరిపోయే కానుకలను ప్రకటించింది. "ఫ్రీ రిజిస్ట్రేషన్ నుండి ఫ్రీ ప్లాట్ వరకు" పేరుతో నిర్వహించిన ప్రత్యేక క్యాంపెయిన్‌లో భాగంగా బుధవారం భారీ లక్కీ డ్రాను నిర్వహించి విజేతను ప్రకటించింది.బెవర్లీ హిల్స్‌కాజా(కాజా), ఫార్చ్యూన్ ఎంపైర్ సిటీ (చలివేంద్రపాలెం), క్యాపిటల్ వెస్ట్ (కొండపావులూరు)లలో ప్లాట్లు కొనుగోలు చేసిన మొదటి 100 మంది కస్టమర్ల నుంచి లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేశారు. ఈ డ్రాలో మాచర్లకు చెందిన వి.కిరణ్ అదృష్ట విజేతగా నిలిచారు. బీబీజీ సీఎండీ ఎం.వి. మల్లికార్జున్ రెడ్డి చేతుల మీదుగా విజేతకు బెవర్లీ హిల్స్ కాజాలో 30లక్షల విలువైన 133.33 చదరపు గజాల ప్లాట్‌ను ఉచితంగా అందజేశారు. మిగతా 99 ప్లాట్ యజమానులకు రూ. 10,వేలు గిఫ్ట్ కూపన్లు బహుమతిగా లభించడం ఆశ్చర్యకరమైన సంతృప్తినిచ్చింది.

**కొత్త ఆఫర్: ఉచిత రిజిస్ట్రేషన్,స్మార్ట్ టీవీ** – వినియోగదారుల నుంచి వస్తున్న విశేష స్పందనను చూసి, బీబీజీ మేనేజ్‌మెంట్ మరిన్ని పండుగ ఆఫర్లను ( ఈ రోజుల్లో జీఘఅ 14ష్ట్ర శీ 16ష్ట్ర ) ప్రకటించింది. కొత్తగా ప్లాట్లు కొనుగోలు చేసే వారికి ఉచిత రిజిస్ట్రేషన్: ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఛార్జీల భారం లేకుండా సంస్థే భరిస్తుంది నిర్ణీత గడువులోగా ప్లాట్ బుక్ చేసుకున్న వారికి 55 అంగుళాల భారీ స్మార్ట్ ఎల్ఈడీ టీవీని ఉచితంగా అందజేయనున్నారు.ఈ సందర్భంగా సంస్థ సీఎండీ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ "పారదర్శకత, కస్టమర్ల సంతృప్తికే తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అమరావతి వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, సామాన్యులకు కూడా ప్లాట్ సొంతం చేసుకునే అవకాశాన్ని కల్పించడమే బీబీజీ లక్ష్యమని" ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సహచరులు పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులు పాల్గొన్నారు. మరిన్ని వివరాల కోసం వినియోగదారులు 040 – 69032244 నంబర్‌ను సంప్రదించవచ్చు లేదా https://amaravati.bbgindia.com వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

### కోడిపందాలు ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగను పరిష్కరించుకొని జీలుగుమిల్లిలో సాంప్రదాయ కోడి పందాలను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జనసేన అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి పందాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూసంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, గ్రామీణ జీవనశైలిని ప్రతిబింబించే కోడి పందాలు వంటి సంప్రదాయ కార్యక్రమాలు కొనసాగడం ఆనందకరమని తెలిపారు. గ్రామాల మధ్య స్నేహబంధాలు మరింత బలపడేలా ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.యువత సాంప్రదాయాలను మరచిపోకుండా ముందుకు సాగాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన జీలుగుమిల్లి మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, నాయకులు చిర్రి శ్రీనివాస్, పద్దం వెంకటకృష్ణ, కోలా మధు, పేరబత్తుల డేవిడ్ రాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏఎస్ఆర్ స్టేడియంలో ఫుట్ బాల్ పోటీల విజేతలకు బహుమతులు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక అల్లూరి సీతా రామరాజు స్టేడియంలో సరెళ్ల విజయ భాస్కర్ (చంటి) వారి ఐదవ వర్ధంతి సందర్భంగా సంక్రాత్రి సంబరాలను చంటి మెమోరియల్ ఫుట్బాల్ టోర్నమెంట్నుగా నిర్వహించి,విజేతలకు బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ,ఎస్ ఏ అజీజ్,రిటైర్డ్ ఫుట్బాల్ కోచ్ సిరాజ్, ఏలూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి జి ఎస్ ఎస్ పవన్ కుమార్, ఫ్యూచర్ ఇండియా ఫౌండేషన్ కార్యదర్శి ఇండియా ఎండి హుస్సేన్, సీనియర్ ప్లేయర్స్ గోపి,సామాజికవేత్త గొంతిన రామకృష్ణ, రాజేష్, రాము,శేషు, సంతోష్, శ్రావణ్,అనిల్,అధిక సంఖ్యలో ఫుట్బాల్ ప్లేయర్స్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### కొత్త చట్టాన్ని రద్దు చేసి పాత చట్టాన్ని అమలు చేయాలి



**బుట్టాయిగూడెం, మేజర్ న్యూస్:** కొత్త చట్టాన్ని తక్షణమే రద్దుచేసి పాత చట్టాన్ని అమలు చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మల సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని దొర మామిడి, వేరుమద్ది గూడెం,అలివేరు, లంక పాకల, చింత కొండ, గొట్టాలరేవు, వాడపల్లి కాలనీ, గ్రామాలలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ కొత్త చట్ట పత్రాలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మల సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మారుస్తూ వికసిత్ భారత్ ఆజీవిక మిషన్,, గ్రామీణ్ నూతన చట్టాన్ని తీసుకొచ్చింది, ఉపాధి కూలీలకు ఇచ్చే వేతనం 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని 60 శాతం కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని కేంద్ర ప్రభుత్వం మాట్లాడటశీ పై దుయ్యబట్టారు.

ఉపాధి హామీ చట్టం యూపీఏ ప్రభుత్వంలో ప్రారంభమైందని ఇప్పుడు ఈ ఎన్ డి ఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నీరు గార్చే పనులు చేస్తుందని మండిపడ్డారు.రోజుకి వేతనం రూ.600 ఇవ్వాలని ప్రతి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు.నాయకులు కారం రాఘవ, తగరం బాబురావు,బన్నె వినోద్ ప్రసంగించారు. వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# కొప్పర్రు లో సంక్రాంతి సంబరాలు : ప్రారంభించిన విప్ నాయకర్





**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని కొప్పర్రు గ్రామంలో బుధవారం భోగిరోజు సంక్రాంతి సంబరాలను సంస్కృతి సాంప్రదాయాల కు అనుగుణముగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్‌బొమ్మిడి నాయకర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసంక్రాంతి పండుగమన సంప్రదాయాల ను, కుటుంబ బంధాలను మరింత బలపరుస్తుందని, ఐక్యతతో ఆనందంగా జరుపుకోవాల్సిన పర్వదినమని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. తెలుగుదనం ఉట్టిపడేలా హరిదాసులు, పూర్వపు నివాసాలు, గంగిరెద్దులు, పిల్లలకు వినోదాన్ని కలిగించే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. దేశవిదేశాల నుండి సంక్రాంతి పండుగను జరుపుకునేం దుకు కుటుంబాలతో తరలి వస్తున్నారని అటువంటివారికి ఆనందాన్ని కలిగించేందుకు ఈ ఉత్సవాలు ఎంతో ఉపయోగపడతాయని నాయకర్ అన్నారు. జనసేన యువనాయకులు పోలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. పరిశరప్రాంత గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై సంబరాలను తిలకించారు.

## పారిజాత గిరిలో అంగరంగ వైభవంగా గోదా కళ్యాణం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** గోకుల అతిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి యొక్క దేవస్థానంలో జరుగుతున్న ధనుర్మాస మహోత్సవాలు ఈరోజు జరిగిన గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవంతో అంగరంగ వైభవంగా ముగిశాయి. ఆలయ కళ్యాణమండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన కళ్యాణ వేదికపై గోదా రంగనాథుల మూర్తులను విశేషంగా అలంకరించి విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనము,కన్యావరణం, జీలకర్ర బెల్లం సమర్పణ, కన్యాదానము, మాంగల్య ధారణ అక్షతారో పణము, మాల మార్పిడి , వారణమాయిరం, మొదలగు వైదిక క్రతువులతో గోదా రంగనాథ కళ్యాన ము ఆలయ ప్రధానార్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వైభవంగా నిర్వహించారు. భక్తుల గోవింద నామ స్మరణతో మంగళ వాయిద్యములతో,ఆలయ కళ్యాణ మండపం మారుమ్రో గినది. 108 మంది దంపతులు ఉభయదారులుగా కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ కళ్యాణోత్సవాన్ని ఆద్యంతము తిలకించి అనంతరం అన్న ప్రసాదమును స్వీకరించారు. పూజా కార్యక్ర మాలు అర్చకులురిషికేష్,కుమార్ ఆచార్యులు, రాఘవాచార్యులు నిర్వహించారు. కార్యక్రమ ఏర్పాట్లను కార్యనిర్వాహణ అధికారి కలగర శ్రీనివాస్ పర్యవేక్షించారు.

## చిర్రి బాలరాజు నివాసంలో సంక్రాంతి వేడుకలు

### - రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** శాసనసభ్యులు చిర్రి బాలరాజు నివాసంలో కుటుంబ సభ్యులు గ్రామస్తులతో కలిపి సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. మండలం లోని బర్రింకలపాడు గ్రామంలో శాసనసభ్యుల బాలరాజు నివాసంలో భోగి రోజు ఉదయం భోగిమంటలు వేసి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో గ్రామస్తులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ తెలుగు ప్రజలంతా సంక్రాంతి పండుగను కుటుంబ సమేతంగా జరుపుకోవాలని అన్నారు. ఈ ఏడాదంతా రాష్ట్ర ప్రజలంతా ధనధాన్యాలతో సుఖశాం తులతో జీవించాలని భగవంతుని వేడుకున్నట్లు పేర్కొ న్నారు. గ్రామాలలోసంప్రదాయ విలువలు, గ్రామీణ సంస్కృతి ప్రతిబింబించేలా కోడిపందాలు పిండి వంటలతో నూతన వస్త్రాలు ధరించి సంక్రాంతి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉంది అన్నారు.

## సంక్రాంతి వేడుకల్లో డిప్యూటీ స్పీకర్‌తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి



**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరంలో బుధవారం అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణరాజుతో పాటు సంక్రాంతి సంబరాలలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు చల్లా వెంకట సత్య వరప్రసాదరావు (కంప్యూటర్ ప్రసాద్) పాల్గొన్నారు.

## భీమడోలు వ్యాప్తంగా భోగి వేడుకలు - మహిళలచే కోలాటం



**భీమడోలు,మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా భోగి వేడుకలు బుధవారం తెల్ల వారుజామున ఘనంగా ప్రారంభమయ్యాయి. పొలసానిపల్లి, భీమడోలు అలాగే మండల గ్రామాల్లోని ప్రజలు సంప్రదాయ పద్ధతిలో భోగి మంటలు వేసి పండగను ఉత్సాహంగా జరుపుకున్నారు. పాత వస్తువులను భోగి మంటల్లో వేసి కొత్తదనానికి స్వాగతం పలుకుతూ కుటుంబసభ్యులు, గ్రామస్థులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ గ్రామాన పిల్లలు, పెద్దలు కలిసి భోగి మంటల చుట్టూ చేరి ఆనందంగా సందడి చేశారు. స్థానిక శ్రీసత్యసాయి సేవాసమితి కార్యాలయం వద్ద మహిళలు కోలాటం చేస్తూ భోగి వేడుకలు జరుపుకున్నారు. పొలసానిపల్లి అగ్రహారం వద్ద భోగిమంటలలో గొబ్బెమ్మలతో తయారు చేసిన పిడకలను వేసి భోగి పాటలను పాడి భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## శ్రీనివాసపురంలో అట్టహాసంగా ప్రారంభమైన కోడిపందాలు



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** మండలంలోని శ్రీనివాసపురంలో బుధవారం అట్లా హాసంగా కోడి ప ందాలు ప్రారంభమ య్యాయి. కోడి పందాల బరిని ప్రముఖ సామాజిక వేత్త డీకేడి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి పోల్నాటి బాబ్జి మాట్లాడుతూ కోడిపందాలు ఆట విడుపుగా సాంప్రదాయ బద్ధంగా జరుపు తున్నాము. ఈరోజుతో బరి 4 రోజులు జరుగుతాయని, కమర్షియల్ పందాలకు తావు లేదని తెలిపారు. ప్రభుత్వాన్ని మరొక రోజు 4వ రోజు కూడా పందాలు నిర్వహించు కోవటానికి అనుమతి ఇవ్వాలని కోరారు. సీనియర్ టిడిపి నాయకులు పరిమి సత్తిపండు డీకేడి సత్యనారా యణ మాట్లాడుతూ ఈ పందాలు సాంప్రదాయకరమైన రీతిలో జరుగుతున్నాయని స్పష్టం చేశారు. మండలంలో గుర్వాయి గూడెంలో కోడి పందాలు పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చెరుకూరి శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు. మండలంలోని దేవులపల్లి,లక్కవరం, పంగిడిగూడెం తదితర ప్రాంతాల్లో కూడా కోడిపందాలను నిర్వాహకులు ప్రారంభిం చినట్లు మేజర్ న్యూస్ ప్రతినిధికి సమాచారం అందింది.

# వికసిత్ భారత్ జి రామ్ జి పథకం ప్రతులు దగ్ధం చేసిన సిపిఐ నేతలు




**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్ :** వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెయంయు) జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామంలో జి రామ్ జి పథకానికి సంబంధించిన ఉత్తర్వుల కాపీలను భోగిమంటలలో వేసి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ,గ్రామీణ పేదలు దగ్ధం చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం నాడు చాటపర్రు యాదవ నగర్ లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గ్రామీణ పేదలు జిరాంజీ పథకాన్ని నిరసిస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే నేపథ్యంలో జిరాంజీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు ఆరోపించారు. ఏఐటియుసి ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి పి కిషోర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సాధించడంలో కమ్యూనిస్టుల పోరాటం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు మండల కార్యదర్శి పొట్టేలు పెంటయ్య,జిల్లా కమిటీ సభ్యులు బుగ్గల ప్రభాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు బి. యేసు రత్నం, కోరాడ నాగేశ్వరరావు,టి రాంబాబు,కే నాగరాజు,బి ఏసు బాదం,మద్దుల వెంకటస్వామి,పల్లా జ్యోతి, కూర్మా అన్నపూర్ణ,గుండా బత్తుల బేబీ, పెనుబోయిన ప్రభావతి, గంతిరి రాణి తదితరులు పాల్గొన్నారు.

# రూ.7లక్షల 70 వేల విలువైన బంగారం స్వాధీనం




**– నలుగురు దొంగలు అరెస్టు : ఎఎస్పి సుస్మిత వెల్లడి**

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా ఎస్పి కె.ప్రతాప్ శివ కిషోర్ పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం అదనపు ఎస్పీ సుస్మిత సూచనల మేరకు,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వి.సుభాష్ పర్యవేక్షణలో సబ్–ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్.వీర ప్రసాద్ తమ సిబ్బందితో కలసి జంగారెడ్డిగూడెం పట్టణం, ఏలూరు రోడ్‌లో గల సాయిబాబా స్తూపం వైపు వెళ్లే మట్టి రోడ్డులో,నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించారు.అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు. వారి వద్ద నుండి రూ.7లక్షల70వేలు విలువైన బంగారం స్వాధీనం చేసుకున్నారు. చవటపల్లి రామకృష్ణ ఎస్సీ కాలనీ, గొల్లగూడెం గ్రామం, ద్వారకాతిరుమల మండలం,వుర్జని జగదీష్ రాముడుకుంట చెరువు, జంగారెడ్డిగూడెం మండలం, చవటపల్లి నాగరాజు, ఎస్సీ కాలనీ, గొల్లగూడెం గ్రామం, ద్వారకాతిరుమల మండలం,కలపాల దిలీప్,రాముడుకుంట చెరువు, జంగారెడ్డిగూడెం గ్రామం,మండలం, నివాసం: రాచన్నగూడెం గ్రామం,జీలుగుమిల్లి మండలానికి చెందిన నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ప్రాంతాల్లో ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకొని, చాకుతో బెదిరింపులు చేస్తూ బంగారు ఆభరణాలను బలవంతంగా లాక్కొన్నట్లు అంగీకరించారు.

– స్వాధీనపర్చుకొన్న సొత్తు –27.800 గ్రాముల బంగారు నానుత్రాడు (దాని విలువ 2లక్షల30,వేల రూపాయలు)జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 11/2026,4 బంగారు గాజులు (బరువు: 45.600 గ్రాములు), కరిగించిన బంగారు ముద్ద (బరువు: 31.720 గ్రాములు) దాని విలువ 5లక్షల40వేలు రూపాయలు ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ క్రైమ్ నెం. 265/2025. మొత్తం విలువ: 7లక్షల70వేలు అని ఎఎస్పి సుస్మిత తెలిపారు.

జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 7/2026, లక్కవరం పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 85/2025 కేసులకు సంబంధించి ఆభరణాలు స్వాధీనంచేసుకోవలసి ఉన్నది. నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి,తదుపరి దర్యాప్తు కొనసాగించ బడుతోందన్నారు. అనంతరం నలుగురు నిందితులను జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 11/2026 304(2), 307 కింద బుధవారం ఉదయం 11.20గంటలకు అరెస్టు చేసినట్లు తెలిపారు.

# ట్రాఫిక్ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు



**– కాంతంపాలెం నుండి బోయగూడెం వరకు బైపాస్ రోడ్డు : ఎమ్మెల్యే రోషన్**

**చింతలపూడి,మేజర్ న్యూస్ :** పట్టణంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారు. బుధవారం చింతలపూడి మినీ బైపాస్ రోడ్డు ను పరిశీలించారు భారీ వాహనాలు పట్టణం లోనికి రాకుండా మినీ బైపాస్ రోడ్డు నుండి గురుపట్లగూడెం రోడ్డు, కాంతంపాలెం రోడ్డుమీద గా బోయగూడెం నుండి మరల సత్తుపల్లి రోడ్డు ఎక్కే విధంగా ట్రాఫిక్ ప్రతిపాదించారు.ఈ మేరకు బైపాస్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం,కాంతం పాలెం రోడ్డు నుండి బోయగూడెం రోడ్డు వరకు భూసేకరణ కోసం కలెక్టర్కు ప్రతిపాదనలు పంపనున్నట్లు ఎమ్మెల్యే రోషన్ కుమార్ పేర్కొన్నారు.అంతకుముందు మినీ బైపాస్ మరియు కాంతంపాలెం రోడ్లను ఆయన క్షుణంగా పరిశీలించారు. త్వరలో రోడ్డు కోసం సర్వే చేపట్టి సగంలో నిలిచిపోయిన బైపాస్ రోడ్డు పూర్తిస్థాయిలో ప్రజలకు వినియోగంలోకి తేవడానికి చర్యలు చేపడుతున్నట్టు రోషన్ కుమార్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి




**– కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి**

**– సిపిఐ నేతలు దేగా ప్రభాకర్,బండి వెంకటేశ్వరరావు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో విజయ విహార్ సెంటర్ జీవి మాల్ వద్ద ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జీవోలను దగ్ధం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ ఆపాలి ప్రైవేటీకరణ జీవోలను రద్దు చేయాలి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేయడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వ భూమిని అందులో మెడికల్ కాలేజీ కొరకు చేసిన నిర్మాణాలని ప్రైవేటు వారికి కూటమి ప్రభుత్వం అప్పగించడానికి కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. విద్య,వైద్యం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళితే ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ వర్గాలకు చెందిన విద్యార్థులు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటారని, పేద ప్రజలకు వైద్యం అందదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భోగిమంటల్లో ప్రభుత్వ జీవో ప్రతులను దగ్ధం చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఏలూరు నగరంలో జాతర నేపథ్యంలో జీవో ప్రతులను దగ్ధం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర అధ్యక్షులు కొంపల్లి కృష్ణమాచార్యులు, ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరు హేమ శంకర్ ,సహాయ కార్యదర్శులు కురెళ్ళ వరప్రసాద్,అడ్డగర్ల లక్ష్మీ ఇందిర, కార్యవర్గ సభ్యులు కొల్లూరి సుధారాణి, గొర్రి స్వాతి,మావూరి విజయ కొండేటి బేబీ, శాయన అఖిలాష్ కుమార్, కౌన్సిల్ సభ్యులు కొండేటి రాంబాబు,బాలిన కృష్ణ ప్రసాద్,ఎం.ఎ.హకీమ్,బళ్ల కనకదుర్గారావు, పొట్టేలు పెంటయ్య, ఉప్పులూరి లక్ష్మి,భవాని, జ్యోతి, గుంజె శ్రీను,రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల జీఓలు దగ్ధం చేసిన వైసిపి నేతలు

**– పాల్గొన్న జిల్లా అధ్యక్షులు ముదునూరి,ఇంచార్జి గుడాల గోపి,స్టాలిన్**



**యలమంచిలి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జిల్లా వైసిపి అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో భోగి పండుగను పురస్కరించుకొని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్న జీవోలను దహనం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి),యమ్ యల్ సి.కవురు శ్రీనివాస్ ,యలమంచిలి మండలం వైసిపి అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ బాబు,జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు,వైసిపి రాష్ట్ర బిసి విభాగం సంయుక్త కార్యదర్శి మామిడి శెట్టి చిట్టిబాబు,వైసిపి కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీ, ఫ్రంట్ ఆఫీస్ కో- ఆర్డినేటర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లో డేటా ఎంట్రీ ఆపరేటర్, ఫ్రంట్ ఆఫీస్ కోఆర్డినేటర్ పోస్టుల భర్తీకి ఈనెల 27వ తేదీ అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా జడ్జ్ ఎస్. శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ ఒక పోస్ట్ ,ఫ్రంట్ ఆఫీస్ కోఆర్డినేటర్ ఒక పోస్ట్ ఓపెన్ క్యాటగిరిలో భర్తీ చేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తు నమూనా,నియమనిబంధనలు జిల్లా కోర్ట్ ,మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్,ఎంప్లాయిమెంట్ కార్యాలయాలు, సమాచార శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయం,జిల్లా బిసి సంక్షేమ శాఖ కార్యాలయం, ఐ.టి.డి.ఏ, కోట రామ చంద్రాపురం కార్యాలయం,జిల్లా గ్రందాయాలయ సంస్థ కార్యాలయాలలో నోటీసు బోర్డులలో ప్రదర్శనకు ఉంచడం జరిగిందన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 27వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా కార్యాలయ పనిదినములలో చైర్ పర్సన్ – ప్రిన్సిపాల్ జిల్లా జడ్జ్,జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ,న్యాయ సేవా సదన్,జిల్లా కోర్ట్ కార్యాలయ ఆవరణ,ఏలూరు చిరునామాకు రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపాలన్నారు.

## జనసేన నేత జక్కం బాబ్జి నివాసంలో సంక్రాంతి సంబరాలు



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** జనసేన నాయకులు,రాయల్ వశిష్టా క్లబ్ అధ్యక్షులు జక్కం బాబ్జి అమ్మనిల కుమార్తె వంగవీటి పుష్పవల్లి కుమార్తె (రుదిర)కి భోగి పళ్ళు వేసి ప్రత్యేక అలంకరణ, వివిధ సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం సంక్రాంతి సంబరాలు జక్కం వెంకట సుబ్బారావు వీధిలో జక్కం బాబ్జి ఇంటి వద్ద వంగవీటి రాధ పుష్పవల్లి ముద్దుల కుమార్తె వంగవీటి రుదిర కు సంక్రాంతి భోగి పళ్ళు తో సంబరాలు ఘనంగా నిర్వహించారు. గంగిరెద్దుల ఆటలతో శోధన సోది బుట్టతో బొమ్మల మేళతాళాలతో సంబరాలు అంబరాన్నంటాయి. వంగవీటి రత్నకుమారి వంగవీటి రాధా వంగవీటి పుష్పవల్లి జక్కం బాబ్జి అమ్మని వారి ఆశీస్సులతో వంగవీటి రుదిర కు భోగి పళ్ళు గొబ్బిళ్ళు సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జనసేన వీర మహిళలు అంబటి అరుణ,పోలిశెట్టి నలిని,అందె వెంకటకృష్ణ ఎర్రంశెట్టి పణి కర్ నరసాపురం పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# నూతన కాంతులతో సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలి





**– టిడిపి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** చెడును పారద్రోలి మంచి మనసులతో ప్రజలంతా నూతన కాంతులతో సంక్రాంతి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి అభిలాషించారు. ఇదేక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయని ఆయన పేర్కొన్నారు.నగర సంక్రాంతి సంబరాలను శనివారపు పేటలో బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. రంగవల్లుల పోటీలు, కోలాట నృత్యాలు, సంప్రదాయ కోడిపందాలు, ఎడ్లబండ్లు, గంగిరెద్దుల విన్యాసాలతో ప్రాచీన తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా నిర్వహించిన ఈ వేడుకల్లో టిడిపి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు, మాజీ మంత్రి మాగంటి బాబు, పద్మవల్లి దేవి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈక్రమంలో సంబరాలు జరిగిన ప్రాంతానికి గ్రామీణ వాతావరణాన్ని తలపింపచేసే తరహాలో ఎడ్ల బండిపై చేరుకున్న ఎమ్మెల్యే చంటి దంపతులకు టిడిపి నాయకులు, ప్రజలు పూలవర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం పండుగ సంబరాలకు నాందిపలుకుతూ భోగి మంటను వెలిగించారు. రంగవల్లులను తిలకించారు. సరదాగా కొద్దిసేపు డింకీ కోడిపందాలు వేసి అందర్నీ ఉత్సాహపరిచారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేసి,అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాలతో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తోన్న మంచికి అందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్న ఆయన, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వాధినేతల బాధ్యతలో సమిష్టిగా పాలుపంచుకోవాలని సూచించారు. ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో నూతన కాంతులు నింపాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, డిప్యూటి మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు,పార్టీ జిల్లా మీడియా కో- ఆర్డినేటర్ చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, కో- ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పూజారి నిరంజన్, నాయకులు బెల్లపుకొండ కిషోర్, మాజీ వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరు వాణిశ్రీ,మోటేపల్లి చంద్రశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ గూడవల్లి శ్రీనివాస్, డివిజన్ ఇంచార్జిలు కడియాల విజయలక్ష్మి, చేకూరి గణేష్, సోమిశెట్టి రాము, లంక రాజబాబు, మందపల్లి అబ్రహం పాలస్,కామిడి రమేష్, మరియు వివిధ హోదాలో ఉన్న కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# కోడి పందాలు, గుండాటలు నిర్వహించే వారిపై కేసులు నమోదు

**– జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ 18002331077 నెంబర్‌తో కంట్రోల్ రూమ్‌లు**

**– డివిజన్ స్థాయిలో ఏలూరు – 08812-232044,నూజివీడు -08656-232717, జంగారెడ్డిగూడెం- 8309269056 ఫోన్ నంబర్లు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో చట్టవిరుద్ధంగా కోడి పందాలు, గుండాటలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లా, డివిజనల్ స్థాయిలలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ 18002331077 నెంబర్‌తో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల,గ్రామ స్థాయిలో జాయింట్ ఇన్స్పెక్షన్ ఇన్స్పెక్షన్ బృందాలు తనిఖీలు చేసి, నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలన్నారు.ఏలూరు ఆర్డీఓ కార్యాలయంలో 08812-232044 ఫోన్ నెంబర్‌తో, నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో 08656-232717 ఫోన్ నెంబర్‌తో, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ కార్యాలయంలో 8309269056 ఫోన్ నంబర్‌తో కంట్రోల్



రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో చట్టవిరుద్ధంగా కోడి పందాలు, గుండాటలు జరిగే సమాచారాన్ని తెలియ జేయవలసిందిగా ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# సంక్రాంతి సంబరాలను ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్




**భీమవరంమేజర్‌న్యూస్ :**భీమవరం,హౌసింగ్ బోర్డ్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా జరిగే సంక్రాంతి సంబరాలు బుధవారం రాష్ట్ర ఎంఎస్‌ఎంఇ,సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ముందుగా కొండపల్లి శ్రీనివాస్ సింధు,గొలుగూరి వెంకటరెడ్డి పార్వతి దంపతులు సంక్రాంతి లక్ష్మి పూజ చేసి భోగి మంట వెలిగించారు. తరువాత మంత్రి ఆటలపోటీలు,ముగ్గుల పోటీలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శిలు సరిపిడకల రామారావు,జానపాటి మధుసూదన రావు,శ్రీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ అధ్యక్ష, కార్యదర్శిలు కంతేటి వెంకటరాజు,కుక్కల బాల సభ్యులు చల్లగండ్ల సత్యనారాయణ,మారిశెట్టి రాంప్రసాద్, కోడి వెంకటరావు,అల్లం రమేష్,వై వివిఎస్ అప్పారావు,అల్లూరిబంగార్రాజు,బుస్స వెంకటేశ్వరరావు,మట్టా నళిని మోహన్,ఎం.విజయకుమార్ ,కుక్కల కృష్ణారావు, పొత్తూరి రామ కృష్ణంరాజు, ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్ ఇతర కాలనీ పెద్దలు పాల్గొన్నారు.ఈ ప్రకటన రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కార్యాలయం అమరావతి నుండి జారీ చేయడమైనది.

## టిడిపి కార్యాలయంలో బాలలకు భోగి పళ్ళు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** సంప్రదాయం కొనసాగాలంటే సంక్రాంతి వంటి పండుగలు తప్పనిసరిగా జరుపుకోవాలని టిడిపి నాయకులు అన్నారు. స్థానిక పట్టణ టిడిపి కార్యాలయంలో భోగి పండుగ సందర్భంగా బాలలకు భోగి పండ్లు పోసి చిన్నారులను ఆశీర్వదించారు.పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ పిలుపు మేరకు ప్రధాన కార్యదర్శి కోనేటి చంటి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పాత చట్టం అమలు చేయాలి : సిపిఎం



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పాత చట్టం అమలు చేయాలని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ కామన మునిస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భోగి సందర్భంగా ఉపాధి హామీ కూలీలు వినూత్న నిరసన తెలియజేస్తూ ఉపాధి హామీ కొత్తచట్టం పత్రులను భోగిమంటల్లో దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కామన మునుస్వామి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వము అధికారంలోనికి వచ్చిన నాటి నుండి ప్రజలను మతాల పేరుతో వేరు చేస్తుందని,ఇప్పుడు చట్టాలను మతాలకు అనుగుణంగా మారుస్తున్నారని అన్నారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంనీ బిజెపి ప్రభుత్వం విబి ఏ.జి రాం జీ పేరుతో 2025 చట్టంగా మార్పు చేశారని ఇది దుర్మార్గమైన చర్యని అన్నారు .గతంలో ఉపాధి హామీ పథకానికి 90శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా 10శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు భరాయించేయని మునిస్వామి తెలిపారు .కొత్త చట్టప్రకారం కేంద్ర ప్రభుత్వం 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు 60 శాతం భరించాలని చట్టంలో రూపొందించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకం అమలుపట్ల ఉత్సవంగానీ నిధులు గాని కేటాయించదని ఇది కేవలం ఉపాధి హామీ పథకం చట్టాన్ని నీరుగార్చాలని తీసుకొచ్చిన మార్పు చట్టమని మునుస్వామి అన్నారు.ఉపాధి హామీ పథకంలో కనీసం 200 రోజులు పని దినాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఇల్లందుపర్తి సత్యనారాయణ, జానీ మహాలక్ష్మి,ఉపాధి హామీ కార్మికులు జోగి రత్తాలు, పంది దమయంతి, కోమటి మహాలక్ష్మి,కాసగాని నాగలక్ష్మి, జోగి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## హెలికాప్టర్ రైడ్ ను ప్రారంభించినవిప్ నాయకర్



**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని సీతారామపురంలో బుధవారం ఏర్పాటు చేసిన హెలికాప్టర్ రైడ్ ను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ప్రజలకు వినోదాన్ని అందించడంతోపాటు, పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ హెలికాప్టర్ సేవలను తీసుకురావడం అభినందనీయమన్నారు. గతంలో ఎన్నడూ లేని ఈ రైడ్ ఏర్పాటు వల్ల గగన తలం నుండి కోనసీమ అందాలను వీక్షించాలనుకునేవారు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే స్వయంగా హెలికాప్టర్ ఎక్కి గగన విహారం చేశారు.కోనసీమ, గోదావరి అందాలతోపాటు సాగరతీర అందాలను ఆస్వాదించేందుకు ఈ రైడ్ ఉపయోగ పడుతుందన్నారు.